నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 16 జనవరి 2025
పేజీలు 8

## వైభవోపేతంగా ప్రారంభమైన

# అహోబిలేశుని పారువేట ఉత్సవాలు

- పూజలు నిర్వహించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంశ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలు బుధవారం సాయంత్రం వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా మకర సంక్రాంతి నాడు ఎగువ అహోబిలంలో కొలువైన శ్రీ జ్వాల నరసింహ స్వామి ఊరేగింపుగా దిగువ అహోబిలం వచ్చి చేరుకున్నారు. బుధవారం ఉదయం మిగతా 7లో

## హరహర మహాదేవ..

# శంభో శంకరా



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి / టౌన్ :** హరహర మహాదేవా ..శంభో శంకరా.. పాహిమాం.. పాహిమాం అంటూ ఎమ్మిగనూరు ఇలవెల్పు శ్రీ నీలకంఠేశ్వర స్వామి నామస్మరణ జనహోరు హోరెత్తించగా .. మాచాని కుటుంబం ఉత్సవ మూర్తులకు రథాంగ హోమం చేపట్టగా.. గడిగె కుటుంబ నుండి కుంభం కదలి రాగా.. నీలకంఠ రా దేవా అంటూ భక్తులు హర హరధ్వనులను ప్రజ్వలించగా.. మహా రథంపై శివ పార్వ తులు ఆశీనులైయ్యారు. మహా మంగళ హారతి ఆనంతరం



శివనామ స్మరణతో ఉత్సవ మూర్తులు పుర ప్రజలకు దర్శనం ఇచ్చారు. బుదవారం సాయంత్రం 6 గంటలకు లక్షలాదిగా తరలివచ్చిన జన జాతరలో మిగతా 2లో



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహా క్షేత్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పార్వతీ, పరమేశ్వరుల లీలా కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు..శ్రీశైల క్షేత్రంలో మహా శివరాత్రి మిగతా 2లో

- శ్రీశైలంలో అంబరాన్నంటిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు
- కనుల పండువగా పార్వతీ, పరమేశ్వరుల లీలా కల్యాణం
- నూతన వస్త్రాలు,అడవి ఆకుల అభరణాలు సమర్పించిన చెంచులు
- కనుమ రోజు స్వామి అమ్మవార్లకు రావణ వాహన సేవ
- ఆకట్టుకుంటున్న కళారూపాలు

## కన్నుల పండువగా

# మల్లన్న కళ్యాణోత్సవం







# వైభవంగా బాలసాయి జన్మదిన వేడుకలు



- పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు
- వెయ్యి మందికి ఉచిత వైద్య సేవలు
- తోపుడు బండ్లు,కుట్టు మిషన్లు,ట్రైసైకిల్స్ అందించిన ట్రస్ట్
- పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు
- అనాధ శరణాలయాలకు అండగా బాలసాయి ట్రస్ట్
- బాలసాయి సేవలను కొనియాడిన టిజి.వెంకటేష్,బస్తిపాటి నాగరాజు



నిరుపేద కుటుంబాలకు చేదోడుగా కుట్టు మిషన్లు అందిస్తున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన విదేశీ, స్వదేశీ భక్తులు

**కర్నూలు, మేజర్‌న్యూస్:** భగవాన్ బాలసాయి బాబ 69వ జన్మదిన వేడుకలు మంగళవారం కర్నూలులోని బాలసాయి ఆశ్రమంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి దాకా పలు కార్యక్రమాలు చేశారు. బాలసాయి విగ్రహానికి అభిషేకం, హోమాలు, భజనలు తదితర పూజా కార్యక్రమాలతో పాటు రాత్రి సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బాలసాయి ఆశ్రమం బాబా నామస్మరణతో మార్మోగింది. బాలసాయి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో దీన జన సేవా కార్యక్ర మాలతో పాటు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మిగతా 5లో



బాలసాయి జన్మదిన వేడుకలను కెమెరాలో బంధిస్తున్న విదేశీ వనిత

సూర్య



# హర హర మహాదేవ ..శంభో శంకరా

(మొదటి పేజీ తరువాయి)







మహా రథోత్సవం అంగరంగ వైభంగా కనువిందు చేసింది. అంతకు ముందు ఆలయంలో స్వాముల వారికి మహా రుద్రాభిషేకం, అర్చన, మహా మంగళ హారతి తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో ఎమ్మెల్యే బివి జయనాగేవ్వరరెడ్డి, మాజీ ఎంపి, వైకాపా సమన్వయకర్త బుట్టా రేణుక దంపతులు, వైకాపా జిల్లా ఉపాద్యక్షులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి , మున్సిపల్ చైర్మన కెఎస్ రఘు స్వాముల వారిని ద ర్శించుకున్న వారిలో ఉన్నారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను పల్లకిలో రథంగ ప్రాంగణం వరకు భక్తులకు దర్శనం అందించారు. అక్కడ ఉత్సవ ముర్తుల ముందు వేధమంత్రోచ్చారణ మద్య అతిరథ మహారథులు తిలకిస్తుండగా యాగం చేపట్టారు రథాంగ యాగం . ఉత్సవ మూర్తులు సరిగ్గా 6.05 గంటలకు మహారథంపై ఆశీనులు కాగా శివనామస్మరణ లక్షల మంది భక్తుల గొంతుక నుండి వినిపించి ఎమ్మిగనూరు పాత ఊరు మారు మ్రోగింది. రథాంగం మండపం నుండి ఆశేష జనసందోహం మధ్య మార్కేండయ్య స్వామి దేవాలయం దగ్గరకు కదలిన మహారథం.. ఆదే మహా భక్తజనుల మధ్య హారహార శంభో శంకరా నే నామథాంగం మండపం వరకు చేరుకుంది. ఎమ్మిగనూరు పట్టణం అంతా మహిళలు, యువకులు, నాయకులు, భక్తులు పుర వీధులు పట్టకుండా తేరుబజారుకు చేరుకున్నారు. మహా రథాన్ని భక్తిశ్రద్దలతో తిలకించారు. మతసామరస్యానికి అతీతంగా జరిగే వేడుకు ఎమ్మిగనూరు జాతరకు పెట్టింది పేరు.. అయితే ఈ ఏడాది మహారథం పై డ్రోన్ కెమెరాలతో ఆకర్షనగా (పూలవర్షంలా) రంగుల పేపర్లను వదిలారు.. ఇందులో అన్ని కులాలకు , మతాలకు సంబంధించిన నాయకులు, అధికారులు, అనధికారులు , ప్రజలు పాల్గొనడం జరిగింది. రథోత్సవంలో కర్నూలు ఎంపి పంచ లింగాల నాగరాజు , జిల్లా తెదేపా అద్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే, రాష్ట్ర పద్దుల కమిటి సభ్యులు డాక్టర్ బి.వి జయనాగేశ్వర రెడ్డి, ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త మాజీ ఎంపీ బుట్టా



రేణుక, బుట్టా నీలకంఠ, మంత్రాలయం టిడిపి ఇంచార్జీ మాదవరం రాఘవేంద్ర రెడ్డి , ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు, సినీయర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నరవ రమాకాంతారెడ్డి, టీడీపీ నాయకులు మాచాని సోమనాథ్, ప్యాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ వంశపారంపర్య దర్మకర్తలు మాచాని నీల మురళీధర్, మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షులు మాచాని శివ శంకర్,ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**భారీ బందోబస్తు మధ్య మహా రథోత్సవం :**

చేనేతపురి ఎమ్మిగనూరులో ఇలవెల్పు శ్రీ నీలకంఠుడి మహా రథోత్స వంకు లక్షలాది మంది జనసందోహం మధ్య బుదవారం కదిలింది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు బాస్ బిందు మాదవ్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు, సిఐలు శ్రీనివాసులు, మదుసూదన్‌రావు, ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. భక్తులు రథోత్సవాన్ని తిలకించేందుకు సోమప్ప కూడలితో పాటు మరో రెండు ప్రధాన రహదారుల్లో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేశారు. రథాంగం ప్రాంతంలో డ్రోన్ కెమెరాతో నిఘా నేత్రాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఏర్పాట్లను పరిశీలించారు.

## సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి అంటేనే అందరికి గుర్తుకొచ్చేది ముగ్గులేనని, ఇవి మన సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీకగా నిలుస్తాయని మాజి ఎంపిపి దంపతులు మోహన్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఏకలవ్య నగర్‌లో వెలిసిని శ్రీశ్రీశ్రీ సీరామాలయంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొదటి విజేత వడ్డె శివలీలకు రూ. 1016లు, రెండవ విజేత వడ్డె శృతికి రూ.516, 3వ విజేత కె. అఖిలకు రూ.316 నగదు బహుమతులను ఎంపిపి దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ అని , సంక్రాంతిని పురస్కరించుకొని ప్రతి ఒక్క మహిళ ఇంటి ముంగిళ్ళలో రకరకాల రంగువళ్లులు వేస్తారని అన్నారు. అలాగే ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి సంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అన్నారు. రైతుల పంటలు పంటలు సాగు చేస్తే సంక్రాంతికి కొత్త ధాన్యం ఇంటికి చేరుతుందని, దీంతో రైతుల సంతోషంగా బంధుమిత్రులు , ఇంటిళ్ళిపాదితో పాటు కొత్త అల్లుళ్లతో సంబరంగా జరుపుకొనే సంక్రాంతి రైతుల పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్ల మద్దిలేటి, శ్రీనివాసులు, వడ్డె నాగేశ్వరావు, వడ్డె ఆంజనేయులు, మానిపాటి కొండయ్య, నాగశేషులు,భాస్కర్, కళ్యాణ్‌తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా మల్లన్న కళ్యాణోత్సవం

(మొదటి పేజీ తరువాయి)




బ్రహ్మోత్సవాల్లో, ప్రతిరోజు శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామి అమ్మవార్లకు కల్యాణోత్సవం నిర్వహించబడు తుండగా మకర సంక్రాంతి రోజున మాత్రం పార్వతీ, పరమేశ్వరుల లీలా కల్యాణోత్సవం జరిపించ డంవిశేషం. మంగళవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణ మండపంలో ఎంతో వైభవంగా బ్రహ్మో త్సవ కల్యాణం జరిపించారు. ముం దుగా అర్చకులు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు.ఆది దంపతులై, జగత్తుకంతా తల్లిదండ్రులైన స్వామి అమ్మవార్ల లీలా కల్యాణం వలన విశ్వశాంతి, లోక శ్రేయస్సుతో పాటు జనులందరికీ సకల శుభాలు కలగాలని సంకల్ప ంలో పేర్కొన్నారు.ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి నుదుట బాసికాన్ని అలంకరించి,అమ్మవారికి కూడ భాసికధారణ చేశారు. స్వామి అమ్మవార్ల ఎదురుగా తెరవలే ఒక వస్త్రాన్ని కట్టారు. మహాసంకల్పం తరు వాత లగ్నాష్టకా లుగా పిలువబడే మంగళకరమైన ఎనిమిది శ్లోకాలు పఠించారు.అనంతరం స్వామిఅమ్మవార్లకు జీలకర్ర, బెల్లం సమర్పించారు. మాంగల్యపూజ జరిపించి అమ్మవారికి మాంగల్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి ఉత్తరీయానికి, అమ్మవారికొంగుతో బ్రహ్మముడి వేసి స్వామి అమ్మవార్లకు పునఃపూజ జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**మల్లన్న పెళ్లికి చెంచుల ప్రత్యేక ఆహ్వానం :** స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవానికి చెంచు గిరిజనలు నూతన వస్త్రాలతో పాటు ఆడవి ఆకులతో అల్లిన ఆభరణాలను సమర్పించారు. ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి చెంచులు,శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శివప్రసాద్ నూత నవస్త్రాలకు, ఆకులతో అల్లిన ఆభర ణాలకు రాజగోపు రం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తలపై పెట్టుకొని ఆలయం ప్రదిక్షణ చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి బ్రహ్మోత్సవ కల్యాణానికి ప్రత్యేకంగా చెంచు భక్తులను ఆహ్వానించడం జరిగింది. కల్యాణానికి విచ్చేసిన గిరిజన చెంచు భక్తులకు దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు సంప్రదాయ బద్దంగా ఆహ్వానం పలికారు.శ్రీశైల మహా క్షేత్రంలో గాఢమైన సంబంధం గల చెంచు భక్తుల సంస్కృతీ సంప్రదాయాలలో సంక్రాంతి కల్యాణోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.కాగా చెంచులు శ్రీశైల భ్రమరాంబ ను తమ కూతురిగా శ్రీ మల్లికార్జున స్వామివారిని తమ అల్లునిగా భావిస్తారు.అదే విధంగా స్వామివారిని చెంచు మల్లన్న, చెంచుమల్లయ్య అని ఆప్యాయంగా పిలుచు కుంటారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఈత ఆకులతో అల్లిన కంకణాలు,బాసికాలు, స్వామివారికి యజ్ఞోపవీతం, అమ్మవారికి వడ్డాణం,మెట్టెలు, ఇంకా మెడలో అలంకరించేందుకు ఆకులతో అల్లిన హారాలను కూడా వీరు సమర్పించారు..కల్యాణ సమయములో చెంచు భక్తులు సమర్పించిన వీటిని శ్రీస్వామి అమ్మవార్ల కు అలంకరింపజేయడం జరిగింది. అర్ధవీడు,యాచ వరం, చెంచు కాలనీ,దోర్నాల ఎస్ కాలనీ, బందం బావి, మేకలబండ, మాణిక్యసెల మొదలైన పలు గూడె ముల నుండి భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు.







**వైభవంగా నంది వాహన సేవ :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీస్వామి అమ్మ వార్లకు నంది వాహన సేవనిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తుల ను అక్కమ హాదేవి అలంకార మండపంలో నందివాహ నంపై ఆశీనులను చేయించి ఉభయ దేవాలయాల ప్రధానార్చ కులు,ఇతర అర్చకులు ప్రత్యేక వాహన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడ వీధుల్లో ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు.ఐదవ రోజు బుధవారం స్వామి అమ్మ వార్లకు రావణ వాహనసేవ నిర్వహించా రు. రావణ వాహనంపై దర్శనం ఇచ్చిన స్వామి అమ్మ వార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలు సమర్పించారు.

**కనుమ సందర్భంగా గోపూజా మహెూత్సవం :** కనుమ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల దేవస్థానం గోపూజ మహెూత్సవాన్ని నిర్వహించింది.ఆలయ ప్రాంగణములోని శ్రీ గోకులంలోనూ దేవస్థానం గో సంరక్షణ శాలలోనూ ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది.గోకులం వద్ద లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ పూజా సంక ల్పం, మహాగణపతిపూజ జరిపించారు. శ్రీ సూక్తంతోనూ, గో అష్టోత్తర మంత్రంతో నూ,గోవులకు షోడశ ఉపచారాలతో పూజాదికాలు జరిపించారు.ఈ విశేష కార్యక్రమములో వృషభాలకు కూడా సంప్రదాయబద్ధంగా పూజాదికాలతో గ్రాసం అందజేయబడింది.ఈవో శ్రీనివాసరావు, అర్చక స్వాములు ఈ గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నేడు బ్రహ్మోత్సవాలకు యాగ పూర్ణాహుతి :** సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మ వార్లకు ప్రాతఃకాల పూజల అనంతరం స్వామివారి యాగశాలలో పూర్ణాహుతి,ఆవబృథం, కలశోద్వాసన,వసంతోత్సవం, మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాదా ల వితరణ,విశేషార్చన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# శ్రీ నీలకంఠేశ్వర స్వామి సన్నిధిలోబుట్టా దంపతులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు ఇలవేల్పు శ్రీ నీలకంఠేశ్వర స్వామిని ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక దంపతులు జాతర ఉత్సవాల సందర్భంగా బుదవారం దర్శించుకున్నారు. ఈ శుభదినాన భక్తులకు బుట్టా ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రసాందం పంచిపెట్టారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలో ఘనంగా సన్మాణం చేశారు ఆలయ కమిటి పెద్దలు.. అనంతరం విశిష్ట పూజలు చేపట్టారు ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ కెఎస్ రఘు, పట్టణ పార్టీ అద్యక్షులు నాగేశప్ప, నజీర్ అహమ్మద్, కొమ్ముురాజశే ఖర్, శివప్రసాద్, చంద్ర శేఖర్ పాల్గొన్నారు.


పూజలు చేపడుతున్న బుట్టా దంపతులు

**తెదేపా నాయకులు వైకాపాలో చేరిక..**

గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామం నుండి తెలుగుదేశం నేతలు బుదవారం ఎమ్మిగనూరు వైకాపా పార్టీ కార్యాలయంలో బుదవారం వైకాపా మండల కన్వినర్ కృష్ణారెడ్డిఆద్వర్యంలో వైకాపా ఇంచార్జి బుట్టా రేణుక సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వేముగోడు గ్రామానికి చెందిన తెదేపా నాయకులు సూగూరు నాగప్ప కుటుంబం, దిద్దికాటి శేఖర్, దస్తగిరి , రాజు, మహేష్, మనోహర్, వేణు, నాగార్జున, బాస్కర్, వీరేష్‌లతో పాటు 50 మంది వైకాపాలో చేరారు వీరిని పార్టీ కండువాలు కప్పి సాదర్గా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ చంద్రబాబు కూటమి పాలనలో అన్ని మాయ మాటలు తప్ప ప్రజా సంక్షేమం పట్టలేదని .. మాట ఇస్తే మడమ తిప్పని జగనన్న పాలన మరోసారి వచ్చేందుకు తమ కృషి చేస్తామన్నారు. ఎమ్మిగనూరులో వైకాపా గెలుపుకు పాటుపడతాం అన్నారు. ఈకార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ, జిల్లా సమాచార హక్కుచట్టం కన్వినర్ మల్లికార్జున రెడ్డి, మహబూబ్‌బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శోభన్‌బాబు జయంతి వేడుకలు


శ్రోతలతో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు

● శ్రోతలను అలరించిన శోభన్‌బాబు గీతాలు

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్ :** నగరలలోని కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మంగళవారం సినీనటుడు శోభన్‌బాబు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి.సుబ్బారెడ్డి హాజరయ్యారుఉ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమ శోభన్‌బాబు ఎంతో ఖ్యాతిని తీసుకవచ్చారన్నారు. ఆయన నటించిన చిత్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నా యన్నారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు మాట్లాడుతూ నగరంలో శోభన్‌బాబు జయంతి వేడుకలను నిర్వహించడం ఎంతో ఆనందాయక మన్నారు. శోభన్‌బాబు సింపుల్ లివింగ్ పాటించారన్నారు. అనంతరం గాయనీ, గాయకులు శోభన్‌బాబు నటించిన చిత్రాల్లోని పాటలను పాడి శ్రోతలను అలరించారు.

# ఆలూరు మార్కెట్ యార్డు చైర్మెన్ పదవి శేషగిరికీ ఇవ్వాలి


మాట్లాడుతున్న హెబ్బటం నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజిక వర్గ టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరికి మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని ఇవ్వాలని హొళగుంద మండలం హెబ్బటం గ్రామ టీడీపీ నాయకులు చిన్న నాగయ్య, యూనిట్ ఇన్‌చార్జీ బి.సవారప్ప,మాల మహానాడు మాజీ మండల అధ్యక్షుడు బి.మల్లికార్జున,బూత్ ఇన్‌చార్జీ కురువ గోఫాల్ పార్టీ ఆధీష్టానాన్ని బుధవారం కోరారు.ఈ సారీ మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ కావడంతో తెలుగుదేశం పార్టీ కోసం 30 ఏళ్ళగా అహర్మీసలుగా కృషి చేస్తున్న హొళగుండ మండల సీనియర్‌నాయకుడు చిన్నహ్యాట శేషగిరికి కచ్చితంగా చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరారు.ఎందుకంటే పార్టీలో ఎన్నడు పదవిని ఆశించకుండా సమిష్టి కృషితో రాజిలేని సేవలను అందించారన్నారు.జరిగిన వివిధ ఎన్నికల్లో పార్టీ తరుపున బరిలో నిలిచిన అభ్యర్థుల విజయానికి తనవంతుగా కృషి చేశారన్నారు.అదేవిధంగా మంత్రాలయం,బనగానపల్లె నియోజికవర్గలో పార్టీ తరుపున ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరించి తన కార్యదక్షతను నిరూపించుకున్నారని చెప్పారు.మార్కెట్ యార్డు చైర్మన్ పదవి నియోజివర్గంలో వివిధ మండలాలకు అవకాశం కల్పించినా హొళగుంద మండలానికి పదవిని కేటాయించలేదన్నారు.కావున ఈసారీ హొళగుంద మండలానికి సముచిత స్థానం కల్పిస్తూ అపార రాజికీయ అనుభవస్తుడైన పార్టీ సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరికి మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని ఇవ్వాలని హెబ్బటం గ్రామ నాయకులతో పాటు హొళగుంద నాయకులు కూడా కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి కృష్ణ,శేక్షావలి,శేఖర్, గాదిలింగ,రంగప్ప,వీరేశ్ పాల్గోన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడిగెదె మృతి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామం వద్ద విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పాడి రైతు పోగుల శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. పొలంలో మేత మేసేందుకు వెళ్ళిన పాడి గేదె ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌కు గురైందని, అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పాడిగేదె విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని ఆయన తెలిపారు. పాడిని నమ్ముకొని జీవనం సాగించే తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారు తెలిపారు.



# వైభవంగా ఉమామహేశ్వరుల పారువేట ఉత్సవం



**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** యాగంటి శ్రీ ఉమామహేశ్వర పారువేట ఉత్సవాన్ని బుధవారంనాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించి పల్లకిపై కూర్చొబెట్టి పారువేట ఉత్సవానికి పాతపాడు గ్రామానికి తీసుకురావడం జరిగింది. అక్కడి నుండి సాయంత్రం ఉమామహేశ్వరుల పల్లకిని మీరాపురం గ్రామానికి తీసుకువచ్చి గ్రామం అంతా పర్యటించారు. అనంతరం యాగంటిపల్లె గ్రామానికి తీసుకువెళ్లడం జరిగింది. ప్రతి సంక్రాంతికి యాగంటి శ్రీ ఉమామహేశ్వరుల నిశ్చితార్థం సందర్భంగా పాతపాడు, మీరాపురం, యాగంటిపల్లె, మాదాసుపల్లె గ్రామాల్లో పారువేట ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఒ బి. చంద్రుడు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# 43ఏళ్లుగా సంక్రాంతి సంబరాలు

## : శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల


ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చలర్, మేజర్ న్యూస్:** నగరంలోని ఇందిరా గాంధీనగర్‌లో 43ఏళ్లుగా కుల, మతాలకు అతీగంగా సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల అన్నారు. సంక్రాంతి సందర్భంగా ఇందిరాగాంధీ నగర్‌లో డీవైఎఫ్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, నృత్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు నిర్మల, రాధాక్రిష్ణ, టి.రాముడు, నగేష్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెడుతుందన్నారు. వాటిని సమర్థవంతగా ఎదుర్కొవాలన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపును రద్దు చేయాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, నృత్య పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఆయా సంఘాల నాయకులు సాయి పంకజ్, జీవనజ్యోతి, కిరణ్మయి, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, భాస్కర్, రోశయ్య, నోమేశ్వరి, లోకేష్, విక్రమ్, ఇబ్రహీం, కుమారి, సావిత్రి, శిరీష, ఝాన్సీ, జమున, డేవిడ్ పాల్గొన్నారు.

# ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని 32వవార్డులో వెలసిన శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత 32వ ఆరాబుధన మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్లు సాన శ్రీనివాసులు, మైతాపు నరసింహులు, వైసీపీ నాయకులు రంగప్ప, భాస్కర్, బిదురు కోటశివుడు పాల్గొన్నారు.

# ఘనంగా బాదూల్లా స్వామి సరిగెత్తు



**బండిఆత్మకూరు , మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పెద్దదేవళాపురం గ్రామంలో శ్రీ బాదూల్లా స్వామి, శ్రీ మునిమంద లింగమయ్యస్వామి వార్ల సరిగెత్తు భక్తి శ్రద్ధలతో గ్రామస్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత బోగి రోజున శ్రీ పెద్ద బాదూల్లా స్వామి, శ్రీ చిన్న బాదూల్లా స్వామి ( పీర్లు) చావిడిలో కొలువు తీరాయి. మూడు రోజుల పాటు పూజలు నిర్వహించి వేకువ జామున గ్రామంలో హద్దుల లోపల ఇంటింటికి వెళ్ళాయి. స్వామివార్లకు గ్రామస్థులు ప్రత్యేక పాతేహాల్ సమర్పించారు. బుధవారం సాయంత్రం శ్రీ పెద్దబాదూల్లా స్వామి, శ్రీ చిన్న బాదూల్లా స్వామి వార్లను ప్రత్యేక పూజల అనంతరం మేళ తాలాలు, డప్పు వాయిద్యాల మధ్య వైభవంగా గ్రామస్థులందరూ మతాలకు అతీతంగా కలుసుకొని ఊరేగింపుగా (ఎటికి పోవడం) తీసుకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ బందోబస్తు నిర్వహించారు.

# ముగ్గుల పోటీ విజేతలకు నగదు అందజేత


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

బండిఆత్మకూరు , మేజర్‌న్యూస్ : తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగ ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను వాడ వాడల నిర్వహిస్తుంటారు. ముగ్గులతో సంక్రాంతి లక్ష్మికి తెలుగు వారు ఘనంగా స్వాగతం పలుకుతారు. అందులో భాగంగానే మండల పరిధిలోని పెద్దదేవళాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ బాదూల్లా స్వామి, శ్రీ మునిమంద లింగమయ్యస్వామి సరిగెత్తును పురష్కరించుకొని గ్రామంలోని యువకులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పోటీల్లో వివిధ రకాల ముగ్గులు వేసి రంగులతో సుందరంగా తీర్చిదిద్దారు. వాటిలో అత్యున్నత ప్రతిభ కనబర్చిన ముగ్గులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పెద్దస్వామి, శివ, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# మహిళాలోకం అన్ని రంగాల్లో రాణించాలి

- సంక్రాంతి సంబరాల్లో బుట్టాఫౌండేషన్ ముగ్గుల పోటీలు
- పెద్ద ఎత్తున తరలి వచ్చిన మహిళామణులతో.. మాజీ ఎంపి బుట్టా

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కర్నూలు మాజీ ఎంపి ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టారేణుక పిలుపునిచ్చారు. మంగళవారం శిల్పా కాలనీలోని వైకాపా పార్టీ కార్యాలయం సమీపంలో బుట్టా ఫౌండేషన్ అద్యక్షులు బుట్టా నీలకంఠప్ప ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపు 110 మంది మహిళలు ఈపోటీల్లో పాల్గొన్నారు. అద్భుతం అయిన ముగ్గులు వేసి అబ్బుర పరిచారు. పోటా పోటా గా సాగిన ముగ్గుల పోటీల్లో ఐదు మందికి బహుమతులతో పాటు కన్సోలేషన బహుమతులను అందించారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేవవరెడ్డి, మాజీ రాష్ట్ర వీరశైవ కార్పొరేషన్ చైర్మన్ వైరుద్రగౌడులు ముగ్గులపోటీలను ఆరంభించారు.. మహిళలు వేస్తున్న రంగవళ్లులను పరిశీలించారు. ఇలా మహిళలు పండగ దినాన కూడా పెద్దెత్తున తరలి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక మహిళలు వేస్తున్న ముగ్గులను పరిశీలించారు. అమెకూడా ముగ్గులు వేశారు. బహుమతుల ప్రదాన సభలో ఆమె మాట్లాడుతూ ఎమ్మిగనూరులో ముగ్గుల పోటీలు తొలిసారి నిర్వహిండం జరిగిందని ఈపోటాలకు ఇంతటి విశేష స్పందన రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇంటి పనులకే కాక మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలంటూనే తనకు భర్త శివనీలకంఠ ప్రోత్సాహం ఉన్నందునే నేను ఈ దినం మీ ముందు నాయకురాలుగా ఉంటున్నానన్నరు. అలానే ప్రతి మహిళకు భర్త అండదండలు ఉండాలన్నారు. రంగవల్లుల పోటీల్లో జి లక్ష్మిదేవి ప్రథమ స్థానంలో నిలువగా అమెకు 25 వేల రూపాయల వాషింగ్ మిషన్ అందించారు. ప్రవల్లి ద్వితియ స్థానంకు 20 వేల రూపాయల రిఫ్రీజరేటర్, ఇందిరకు మూడవ బహుమతిగా 15 వేల రూపాయల సెల్‌ఫోన్, నాల్గవ బహుమతి వసుందరకు 10 వేల రూపాయల ఎల్ఈడి టీవి, ఐదవ బహుమతి మంజులకు 5 వేల రూపాయల గ్రైండర్ బహుమతులను అందించారు. ముగ్గుల పోటీలు కు వచ్చిన ప్రతి ఒక్కరికి అందుబాటులో నీళ్లు కూల్‌డ్రింక్స్, బోజన వసతి క ల్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అద్యక్షులు కామర్తి నాగేవప్ప, నందవరం మండల వైకాపా అద్యక్షులు శివారెడ్డి గౌడు, కనకవీడు లక్ష్మికాంతరెడ్డి, మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టర్ గడ్డం నారాయణరెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, కాశింబేగ్, శివప్రసాద్, కొమ్మురాజశేఖర్, డిస్ కేశవరెడ్డి, విరుపాక్షిరెడ్డి ముగతి, సునీల్, పేట శ్రీనివాసరెడ్డి, పాల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**కె తిమ్మాపురంలో ..** సంక్రాంలి పర్వదిన సందర్భంగా ఎమ్మిగనూరు మండలం కె తిమ్మాపురం గ్రామంలో వైకాపా నాయకులు మహిళలకు ముగుగ్గ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా బహుమతులను బుట్టా రేణుక దంపతులు ప్రదానం చేశారు, అక్కడ పెద్ద ఎత్తున తరలి వచ్చి మహిలలు గనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ఎల్లాల సంజీవరాయ పారవేట ఉత్సవం



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** హిందూ సోదర సోదరిమణులు నిర్వహించే సాంప్రదాయ పండుగలలో ప్రముఖమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. అందుకే ఈ పండుగను మకర సంక్రాంతి అంటారు. భోగ భాగ్యాలనిచ్చే భోగి, సరదానిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ ప్రజల జీవితాలలో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ, ప్రజలందరూ అనందోత్సహాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆ దేవదేవుళ్లను ప్రార్దిస్తూ ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారు. ఈ పండుగ సందర్భంగా వైష్ణవ ఆలయాలు వెలసిన గ్రామాల్లో పండుగ చివరిరోజైన కనుమ రోజున పారువేట కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.మండలంలోని మల్లెవేముల గ్రామంలో కనుమ రోజైన మంగళవారం వైఎస్సార్ జిల్లా రాజుపాళెం మండలం, వెల్లాల గ్రామంలోని సంజీవరాయస్వామి ఆలయంలో వెలసిన వెల్లాల్లా చెన్నకేశవస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత, ,గంగా, పార్వతుల ఉత్సవవిగ్రహాలతో పారువేట కార్యక్రమంలో భాగంగా గ్రామోత్సవాన్ని మేళతాళాలతో, చెక్కభజనతో అంగరంగ వైభవంగా, వందలాదిగా తరలి వచ్చిన భక్త జన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామి వార్ల రథాలను గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఈఓ కెవి రమణయ్య ఆధ్వర్యంలో, ఉత్సవ కమిటి అధ్యక్షులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు, మాధవాచార్యులు వారి శిష్య బృందం వెంకటచలపతి, వేదమంత్రోచ్చారణలతో మల్లెవేముల గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగార్జున యాదవ్, వీఆర్వో ప్రసాద్ సర్పంచ్ ఈదుల సరోజమ్మ, వైసిపి నాయకులు సాంప్రదాయ బద్దంగా స్వామివార్లకు ప్రత్యేకంగా మొదటి పూజను నిర్వహించారు. అనంతరం గ్రామస్తులందరూ పూజలను నిర్వహించి. స్వామిని దర్శించుకున్నారు. గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది. వెల్లాల సంజీవరాయాస్వామి ఆలయంలో వెలసిన శ్రీచెన్నకేశవస్వామి, శ్రీదేవి, భూదేవి. అలాగే శివగంగా, పార్వతీ సమేత శ్రీభీమలింగేశ్వరస్వాముల పారువేట ఉత్సవం నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని మల్లెవేముల గ్రామానికి విచ్చేయటంతో ప్రతి ఎడాది మకర సంక్రాంతి పండుగ కనుమ రోజున గ్రామస్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించటం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రం వెల్లాల గ్రామంలో ప్రారంభమై అదే రోజున వైఎస్సార్ జిల్లాలోని గోపాయపల్లె, నంద్యాల జిల్లాలోని మల్లెవేముల తిరిగి వైఎస్సార్ జిల్లాలోని దద్దనాల కుమ్మరి పల్లె కొర్రపాడు గ్రామాలలో స్వామి పారువేల పంకిలో పర్యటించి తిరిగి అదే రోజున రాత్రికి వెల్లాలోని సంజీవరాయ స్వామి ఆలయానికి చెరుకుంటారు. ఈ పారువేట ఉత్సవంతో శ్రీచెన్నకేశవస్వామి త్వరలోనే నిర్వహించే స్వామి అమ్మవార్ల కళ్యాణానికి భక్తులను ఆహ్వానించేందుకు గ్రామా గ్రామానికి వస్తారని ప్రతిక. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జ్యోతీశ్వర్రెడ్డి, మల్లారెడ్డి, జగన్మోహన్రెడ్డి, ప్రతాప్రెడ్డి, స్వామిరెడ్డి, మనోహర్రెడ్డి, దస్తగిరిరెడ్డి, బాబుల్ రెడ్డి, వెల్లాల దేవస్థాన కమిటి సభ్యులు జయరామిరెడ్డి, సుదర్శన్రెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, ప్రతాప్రెడ్డి, ఉత్సవ కమిటి సభ్యులు, పాల్గొన్నారు.

# కన్నుల పండువగా తాండవ మల్లేశ్వరుడి కళ్యాణం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కొత్తపల్లిలో తాండవ మల్లేశ్వర స్వామి కళ్యాణం మంగళవారం రాత్రి సమయంలో భక్తుల మధ్య కన్నుల పండవగా జరిగింది. ఉదయం స్వామివారికి బిందె సేవ, రుద్రాభిషేకం, అన్నవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి సమయంలో పార్వతి దేవి, తాండవ మల్లేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పురోహితులు కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కళ్యాణంను తిలకించారు. అనంతరం బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం రాత్రి వేళల్లో రథంపైన స్వామివార్లను ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివార్లకు కాయ, కర్పూరములు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కొత్తపల్లిలో సందడి వాతావరణం నెలకొంది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించిన బండ లాగుడు పోటీలలో గెలుపొందిన ఎద్దులకు బహుమతులు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


కళ్యాణం జరిపిస్తున్న పురోహితులు

# పేదల ప్రజల సంక్షేమం కోసమే సీఎం సహాయ నిధి : నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం కల్లూరులోని ఎంపీ నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలు ఆసుపత్రి పాలై ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏ కుటుంబంలో కష్టం ఎదురైతే ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకోవడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

# గోజాతి సంరక్షణ మహోన్నతమైన వ్రతం

– శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్‌స్వామిజీ



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** గోజాతి సంరక్షణ మహోన్నతమైన వ్రతమని, గో సంతతి వృద్ధితోనే లోకం సుభిక్షంగా ఉంటుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్‌స్వామిజీ పిలుపునిచ్చారు. తిరుమల తిరుపత దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగర శివారులోని గోదాగోకులంలో వెలసిన శ్రీ గోదారంగనాథస్వామి దేవస్థానంలో కనుమ పండుగ సందర్భంగా గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గోపూజా కార్యక్రమంలో వారు అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ త్రిదండి బృందావన రామానుజ జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోపమని రామానుజ జీయర్‌స్వామి, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజుగుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, అర్చకులు రమేష్‌బట్ట ఆచార్యులు, ఎం.రాంభూపాల్‌రెడ్డి, మాకం శ్రీనివాసులు, రాధాక్రిష్ణ, పివి.సుబ్రమణ్యం, పాలాది సుబ్రమణ్యం, వేముల జనార్ధన్, పెరుమాళ్ళ బాలసుధాకర్, బచ్చు నాగసురేష్, వేముల ఎల్లయ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ముగ్గులు మన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి – మాజీ ఎమ్మెల్యే కాటసాని


బహుమతులు అందజేస్తున్న దృశ్యం


**కల్లూరు, మేజర్‌న్యూస్:** ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని పాణ్యం మాజీ ఎమ్మెలేయ కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లూరు అర్బన్ పరిధిలోని 32, 35వవార్డులో మోహన్, కేశవ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం రాత్రి కాటసాని రాంభూపాల్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి తెలుగువారి పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో 32వవార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, రైతు సంఘం రంగప్ప, మంచాల సుధాకర్‌రెడ్డి, భవాని, బసవరాజు, ఆది పాల్గొన్నారు.

# వైభవంగా బాలసాయి.. జన్మదిన వేడుకలు



మొదటి పేజీ తరువాయి : సేవా కార్యక్రమాల్లో భాగంగా వివిధ వర్గాలకు చెందిన 120 పేద కుటుంబాలకు కుట్టుమిషన్లు, ఫ్రీ మెడికల్ సీటు సంపాదించిన ఐదుగురు విద్యార్థులకు ఏడాదికి 1.50లక్షల రూపాయల చొప్పున అకాడమిక్ ఫీజులు, హాస్టల్ ఫీజులు, ఉచిత సీటు సంపాదించుకుని పేదరికం కారణంగా చదువుకు దూరమయ్యే పరిస్థితిని ఎదుర్కొంటున్న 10 మంది ఇంజనీరింగ్ ఏడాదికి 6లక్షల రూపాయల ఫీజులను ఈ సందర్భంగా ఆయా లబ్దిదారులకు అందించారు. ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకునే పేద చిన్న వ్యాపారులకు 45 కుటుంబాలకు తోపుడుబండ్లను అందించారు. దివ్యాంగులకు ట్రైసైకిల్స్, అనాథ శరణాలయాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. నగరంలోని ఐదు అనాథశరణాలయాలకు నెల రోజులకు సరిపడా వారు కోరినట్లుగా నిత్యావసర వస్తువులను బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ అందించింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో వెయ్యి మందికి వైద్యసేవలు అందించారు. నగరంలోని ఓమ్ని, ఆర్క, అమ్మ ఆసుపత్రుల డాక్టర్లు ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు. ఇవి కాకుండా మరెన్నో సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రామారావు అధ్యక్షత వహించగా, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు, విహెచ్‌పి అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదనగోపాల్, డాక్టర్ జయప్రకాశ్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## బాలసాయి సేవలు మరువలేనివి : మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్



బాలసాయిబాబ పేదలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయనతో తనకున్న అనుబంధం విడదీయలేనిదని మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ అన్నారు. ఆయన మరణం తర్వాత కూడా బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు వందలాది మందికి కుట్టుమిషన్లు, తోపుడుబండ్లు ఇచ్చారని, పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని ఆయన చెప్పారు. బాలసాయి జీవించి ఉన్న కాలంలో జన్మదిన వేడుకలకు హాజరైన తనకు ఆయన ఒక బంగారు గొలుసు ఇచ్చారని, ఇవ్వడమే తప్ప తీసుకునే అలవాటు లేని తాను అది బాబా బలవంతంతో తీసుకోవలసి వచ్చిందని, ఇప్పటికీ దాన్ని తాను దాచుకున్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. కళాశాలలకు వెళ్లకపోయినా ఎన్నో భాషల్లో మాట్లాడడం బాలసాయికే సొంతమని, అది తనకు ఆశ్చర్యం కలిగించేదని ఆయన అన్నారు. బాలసాయి కర్నూలుకు ఒక వరమని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

## బాలసాయి ఆశయాలను కొనసాగిస్తాం : సెంట్రల్‌ట్రస్టీ రామారావు



బాలసాయిబాబ ఆశయాలను కొనసాగిస్తామని బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రామారావు స్పష్టం చేశారు. దీనజనులకు సేవ చేయడం బాబా నిరంతర కోరిక అని ఆయన వివరించారు. బాబా ఆధ్వర్యంలో గతంలోనూ పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన తీరు అందరికీ తెలిసిందేనని ఆయన గుర్తు చేశారు. భగవాన్ బాలసాయిబాబ సేవా కార్యక్రమాల నిర్వహణే మాధవసేవ అని విశ్వసించేవారని ఆయన చెప్పారు. కార్యక్రమానికి విదేశాల నుండి పెద్ద ఎత్తున బాలసాయిబాబ భక్తులు హాజరు కాగా, అందులో క్రిస్టినె, ఉల్ఫ గాంగ్ తదితరులు ప్రసంగించి బాబా చేసిన సేవలను, ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు.

## సమాజ సేవ కోసం విలువైన స్థలాలిచ్చిన బాలసాయి : కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు



సమాజ సేవ కోసం కర్నూలు నగరంలో విలువైన స్థలాలను భగవాన్ బాలసాయిబాబ ఇచ్చారని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు కొనియాడారు. క్రికెట్ స్టేడియం కోసం 25 ఎకరాల స్థలం ఇచ్చారని ఆయన గుర్తు చేసుకున్నారు. కర్నూలు నగరంలో అభివృద్ధి పనులకు ఆయన అండగా నిలబడ్డారని, ఆయన లేకపోయినా దీనజనులకు సేవ చేయాలన్న ఆయన ఆశయాలను కొనసాగిస్తున్న బాలసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రామారావును ఆయన అభినందించారు. కర్నూలు జిల్లాలోనే కాకుండా నిజామాబాద్ జిల్లాలో వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు. బాలసాయి జీవించి ఉన్న కాలంలోనూ ఎక్కడా సేవా కార్యక్రమాలకు డబ్బులు వసూలు చేసిన సందర్భం లేదని ఆయన చెప్పారు.

## బాలసాయి ఆశీర్వాదంతోనే విహెచ్‌పి అధ్యక్షుడి నయ్యా : నందిరెడ్డి సాయిరెడ్డి



భగవాన్ బాలసాయిబాబ ఆశీస్సులతోనే తాను దక్షిణాంధ్ర విశ్వహిందూపరిషత్ శాఖకు అధ్యక్షుడిని కాగలిగానని సంస్థ అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి చెప్పారు. విహెచ్‌పిలో ఎంతో మంది సీనియర్ నేతలున్నా తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కిందంటే బాబానే కారణమని ఆయన తెలిపారు. కులాలకు అతీతంగా హిందువులంతా ధర్మానికి అండగా నిలబడాలని ఆయన సూచించారు. మత మార్పిడిలకు కొన్ని సంస్థలు పని చేస్తున్నాయని, మరో మతం జనాభా పెరిగి అసతుల్యత ఏర్పడుతోందని, దీన్ని గుర్తించి కులాన్ని ఇంటి వరకే పరిమితం చేసి, ఇంటి బయట హిందువులుగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.

# క్రీడలకు బీవీ కుటుంబం ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుంది

- అంతర్రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ
- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి



ఫుట్‌బాల్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు క్రీడాకారులకు బీవీ కుటుంబం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ ఉంటుందని, రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుండి ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించే క్రీడల్లో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం జాతర సందర్భంగా మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి స్మారక అంతర్ రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెం ట్ ను ఎమ్మెల్యే బీవీ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, జెండాను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ అభివృద్ధితోపాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఎమ్మిగనూరులో క్రీడాకా రులు మట్టిలో మాణిక్యాలు లాగా చాలా మంది ఉన్నారని, రాబోయే రోజుల్లో వారందరికీ ప్రోత్సాహం అందించి ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ఎంతో ముందు చూపుతో క్రీడల కోసం ఇండోర్ స్టేడియం ను కట్టారని గుర్తు చేశారు. ఎమ్మిగనూరులో అనుభ వం ఉన్న కోచ్ లు చాలా మంది ఉన్నారని, వారికి మున్సిపాలిటీ నుంచి ఇండోర్ స్టేడియం కు లైనప్ చేస్తామని హామీ ఇచ్చారు. వారి ద్వారా ప్రతి ఒక్కరికి క్రీడ శిక్షణ కల్పిస్తామన్నారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్ కు అంతర్రాష్ట్ర నుంచి 40 జట్లు రావడంతో ఎమ్మిగనూరు బ్రాండ్ పెరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మిగనూరు ఫుట్బాల్ క్రీడను స్వర్ణయోగం తీసుకురా వాలని సూచించారు. విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు క్రీడా శిక్షణ అందిస్తామన్నారు. క్రీడాకారుల సంఖ్యను పెంచి అంతర్రాష్ట్ర క్రీడల్లో పాల్గొనే విధంగా ముందుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు వాల్మీకి రామకృష్ణ నాయుడు, కామర్తి మహేష్, ధర్మపురం గోపాల్, గట్టు అల్తాఫ్, తిమ్మాపురం వెంకటేష్, బందే నవాజ్, ముల్లా జహీర్, దామా నరసింహులు, యూకే వీరేంద్ర, ఇషాక్, రంగస్వామి నాయుడు, బుడిగె నాగరాజు, అంబేద్కర్, జిలాన్, మన్సూర్ భాష, మసీదుపురం రఘు, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి క్రీడాకారులు, టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడు బంగ్లా మండల పరిధిలోని భాస్కరాపురం గ్రామంలో మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మినారాయణ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. భాస్కరాపురం గ్రామానికి చెందిన అల్లబకాస్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మహిళను చేయి పట్టి లాగి తన కోర్కె తీర్చమని అడిగి అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఆమె ఫిర్యాదు మేరకు అల్లాబకాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మినారాయణ తెలిపారు.

# బహుళ ధృవ ప్రపంచం దిశగా...

**రష్యాలోని కజాన్‌లో బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సమావేశాలు విజయ వంతంగా ముగిశాయి. బ్రిక్స్‌ను బలోపేతం చేయటం ద్వారా అమెరికా ఆధ్వర్యంలోని పాశ్చాత్య దేశాల ఏకపక్ష ధోరణులకు చెక్ పెట్టటమే కాక యుద్ధభయం నుంచీ విశ్వశాంతి దిశగా సాగాలని తీర్మానించాయి. భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతున్న కెనడాకు, పరోక్షంగా మద్దతు పలుకుతున్న దేశాలకు ఇదో హెచ్చరిక. చైనాతో ద్వైపాక్షిక చర్చల ఫలితంగా సరిహద్దు ఉద్రిక్తతలు చల్లారటం భారతదేశానికి ఈ సదస్సు వల్ల కలిగిన ప్రధాన లాభంగా చెప్పవచ్చు.**

బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా అనే ఐదు ప్రధాన దేశాల ఆర్థిక వ్యవస్థల సమూహానికి సంక్షిప్త రూపం బ్రిక్స్. 2009 నుండి, బ్రిక్స్ దేశాలు ఏటా అధికారిక శిఖరాగ్ర సమావేశాలు నిర్వహిస్తున్నాయి. సభ్య దేశాల మధ్య రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక, వైజ్ఞానిక రంగాల్లో పరస్పర సహాయ సహకారాలను ప్రోత్సహించడం బ్రిక్స్ లక్ష్యం. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం పెంచేందుకు, వాటి గళాన్ని వినిపించేందుకు ఈ కూటమి ఏర్పాటైంది. షాంఘైలో బ్రిక్స్ ప్రధాన కార్యాలయం ఉంది.

**చరిత్ర**

"బ్రిక్" అనే పదాన్ని 2001 లో అప్పటి గోల్డ్మన్ సాచ్స్ అసెట్ మేనేజ్మెంట్ ఛైర్మన్ జిమ్ ఓ'నీల్ తన బిల్డింగ్ బెటర్ గ్లోబల్ ఎకనామిక్ బ్రిక్స్ అనే పుస్తకంలో ఉపయోగించాడు. వాస్తవానికి, అసలు నివేదికలో రీసెర్చ్ అసిస్టెంట్‌గా ఉన్న రూప పురుషోత్తమన్ ఈ పదాన్ని ఉపయోగించారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా విదేశాంగ మంత్రులు న్యూయార్క్ నగరంలో 2006 సెప్టెంబరులో ఐరాస అసెంబ్లీ జనరల్ డిబేట్ సమయంలో సమావేశమయ్యారు. తరువాత ఇది బ్రిక్ కూటమిగా మారింది. యెకాటెరిన్‌బర్గ్‌లో బ్రిక్ మొట్ట మొదటి అధికారిక శిఖరాగ్ర సమావేశం 2009 జూన్ 16న జరిగింది. 2010 డిసెంబరు 24 న దక్షిణాఫ్రికా అధికారికంగా సభ్య దేశంగా మారింది సౌతాఫ్రికా చేరికతో బ్రిక్ కాస్తా బ్రిక్స్‌గా మారింది. 2024 జనవరిలో ఇరాన్, ఈజిప్ట్, ఇథియోపియా, సౌదీ అరేబియా, యూఏఈలను బ్రిక్‌లో చేర్చుకున్నారు. మలేసియా, టర్కీ లాంటి దేశాలు బ్రిక్స్‌లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్నాయి. మరో 30కిపైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

**బ్రిక్స్ ప్రాధాన్యం**

బ్రిక్స్ దేశాల మొత్తం జనాభా 324 కోట్లు. వీటి మొత్తం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 26 ట్రిలియన్ డాలర్లు (రూ. 2,162 లక్షల కోట్లు). అంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 26 శాతం. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే క్రమంలో వేగంగా అడుగులేస్తున్న భారత్ ఈ కూటమిలో సభ్య దేశాలు కావడంతో.. బ్రిక్స్ కూటమి నిర్ణయాలను ప్రపంచ దేశాలు, ముఖ్యంగా పశ్చిమ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి.

**BRICS లక్ష్యాలు**

- సభ్య దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయటం.
- వివిధ విషయాలలో పరస్పర సహకారానికి. ( రష్యా చమురు దిగుమతులపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన తర్వాత, ఈ చమురును భారత్, చైనా భారీగా దిగుమతి చేసుకున్నాయి.)
- "బ్రిక్స్ దేశాలకు అంతర్జాతీయ వ్యవహారాలు, హక్కుల్లో ప్రాధాన్యం పెరేగేలా చేయటం.
- సభ్య దేశాలకు అంతర్జాతీయ వేదికపై వారి స్వరాన్ని పెంచడానికి.
- సభ్య దేశాల మధ్య వాణిజ్యం,ఆర్థిక సంబంధాలను ప్రోత్సహించడానికి
- ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేయటం.
- బ్రిక్స్ సభ్య దేశాల మధ్య శాంతి , సామరస్యాన్ని తేవటం.



**16వ శిఖరాగ్ర సమావేశాలు**

రష్యాలోని కజాన్‌లో బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సమావేశాలు జరిగాయి. ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధినేత జీ జిన్‌పింగ్, ఐరాస సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తదితర ప్రపంచ నేతలు పాల్గొన్నారు.

**'బ్రిక్స్ ప్లస్'**

ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మూడోవంతు వాటా ఉన్న 'బ్రిక్స్' కూటమి తన పదహారవ శిఖరాగ్ర సదస్సును దిగ్విజయంగా జరుపుకుంది. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాలతో పాటుగా, ఈజిప్ట్, ఇరాన్, ఇథియోపియా, అరబ్ ఎమిరేట్స్ వచ్చిచేరడంతో ఈ కూటమి ఇప్పుడు 'బ్రిక్స్ ప్లస్'గా మరింత బలపడింది. దాదాపు ముప్ఫై ఆరుదేశాలు ఈ సదస్సులో వివిధ రూపాల్లో, పాత్రల్లో భాగస్వాములు అయ్యాయి. రష్యాతో పాశ్చాత్యదేశాల వైరం పతాకస్థాయిలో ఉన్న కాలంలో, అది ఆతిథ్యమిస్తున్న సదస్సు విజయవంతం కావడం రష్యా పట్ల ఉన్న విశ్వాసాన్ని తెలియచెబుతోంది. అది ఒంటరి కాదనే సంకేతాన్నిచ్చింది.

**బ్రిక్స్ సదస్సు భారత్‌కు ఉపయోగమేనా..**

బ్రిక్స్ సదస్సు భారత్‌కు బాగానే ఉపకరించింది. పుతిన్ చొరవ, మధ్యవర్తిత్వం వల్ల ఐదేళ్ళుగా రగులుతున్న ఇండియా-చైనా సరిహద్దులు కాస్తంత శాంతించబోతున్నాయి.

కజాన్‌లో భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య చర్చలు ద్వైపాక్షిక సంబంధాల పురోగతిలో గొప్ప ముందడుగు. చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని, ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాల ప్రయోజనాల ప్రాతిపదికన మరింత ఎత్తుకు తీసుకెళ్తామన్నారు. మోదీ-జిన్ పింగ్ మధ్య చర్చలు ఫలించాయని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

ఈ సయోధ్య ఎంతకాలం అన్న ప్రశ్న అటుంచితే, ఘర్షణలు, ఉద్రిక్తతలు లేని స్థితి ముందుముందు కనీసం కొంతకాలం ఉండబోతోంది. పెట్రోలింగ్ పాయింట్లన్నీ చేతికివచ్చి, సైనిక ప్రతిష్టంభన పూర్తిగా తొలగిపోయి, ఎవరికివారు వెనకడుగువేసే ఈ ఒప్పందాన్ని రెండు దేశాలూ చరిత్రాత్మకంగానే అభివర్ణిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఉభయదేశాలు పరస్పర విశ్వాసంతో, సయోధ్యతో వ్యవహరిస్తే ఈ ఒప్పందం చారిత్రాత్మకం అవుతుంది. ప్రస్తుత ప్రపంచ పరిణామాల నేపథ్యంలో, ఇది స్వాగతించవలసిన మార్పే. రష్యా, చైనా అధ్యక్షులు తనపక్కన ఉండగా భారతప్రధాని థంబ్స్ అప్ ప్రదర్శన మారినవాతావరణానికీ, మూడుదేశాల మధ్యా పెరిగిన సయోధ్య, సమన్వయాలకు నిదర్శనం.

**ఉక్రెయిన్ యుద్ధం**

ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యాలు చేశారు. గతంలోనే పుతిన్, జెలెనెస్కీలతో చర్చించారు. భారత్ మధ్యవర్తిత్వానికి సిద్ధమని మరోసారి ప్రకటించారు.

**ఇరాన్‌తో చర్చలు**

ఇరాన్‌తోనూ, దాని మద్దతున్న హమాస్, హిజ్బొల్లాలతోనూ ఇజ్రాయెల్ యుద్ధంలో ఉన్న తరుణంలో ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో మోదీ భేటీ అయ్యారు.

**భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం**

కజాన్ సదస్సుతో బ్రిక్స్‌లో కొత్త ఉత్సాహం వచ్చింది. బహుళధృవ ప్రపంచం ఆకాంక్షలకు అనుగుణంగా సదస్సు సాగింది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం మిగతా ప్రపంచానికి, మరీ ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌కు మేలు చేస్తుందని భారత్ మరోమారు గట్టిగా చెప్పుకోగలిగింది.

**సాధించాల్సినవి....**

- బ్రిక్స్ కార్యకలాపాలను విస్తరించడం, సభ్య దేశాల సంఖ్యను పెంచడం.
- రెండు ప్రధాన ప్రపంచ సమస్యలు వాతావరణ మార్పు మరియు అభివృద్ధి ఫైనాన్స్ పైనే దృష్టి సారించింది. దాని పరిధిని పెంచడం అవసరం .
- సంస్థ యొక్క ప్రస్తుత నిర్మాణాన్ని సంస్కరించడం, గ్లోబల్ మార్కెట్‌లో వివిధ మార్పులను దృష్టిలో ఉంచుకోవడం
- డాలరు ప్రాధాన్యతను తగ్గించే చర్యలు తీసుకోవాలి. అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థల్లో అమెరికా డాలరుకు పోటీగా ఉమ్మడి కరెన్సీని ఏర్పాటు చేయటం. (బ్రిక్స్ దేశాలకు ఉమ్మడి కరెన్సీ అవసరంలేదని 'బ్రిక్' ప్రతిపాదనను తొలిసారి తీసుకొచ్చిన జిమ్ ఓ నీల్ అన్నారు.)
- దేశాల మధ్య అంతరాయం సంస్థ మొత్తం పనితీరును ప్రభావితం చేసే అవకాశం ఉంది. పశ్చిమ దేశాలతో సంబంధాల విషయంలోనూ బ్రిక్స్ దేశాల మధ్య విభేదాలు ఉన్నాయి.
  "బ్రిక్స్‌ను పశ్చిమ దేశాలతో పోరాటానికి ప్రతీకగా రష్యా చూస్తోంది. యుక్రెయిన్‌పై దాడి తర్వాత విధించిన ఆంక్షలను దీని ద్వారా తప్పించుకోవాలని రష్యా చూస్తోంది" చైనా బ్రిక్సను తన గుప్పిట్లో పెట్టుకోవాలని పావులు కదుపుతోంది.
- 2014లో బ్రిక్స్ దేశాలు 250 బిలియన్ డాలర్లతో (రూ.20.78 లక్షల కోట్లు) న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ)ను ఏర్పాటుచేశాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు రుణాలు ఇవ్వడమే దీని లక్ష్యం. దీనిని మరింతగా విస్తరించాలి.

**ఐక్యరాజ్య సమితి ప్రభ సన్నగిల్లుతున్న వేళ, అధికారం ప్రస్తుతం పశ్చిమ దేశాల నుంచి బ్రిక్స్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వైపుగా మారుతోంది. నేడు బ్రిక్స్‌లో ప్రధాన దేశాలన్నీ ప్రత్యక్షంగానో పరోక్షంగానో సరిహద్దుదేశాలతో పోరాటం చేస్తున్నాయి. అందుకే అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కజాన్‌లో బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సమావేశాలలో తీర్మానించారు. అగ్రదేశాల ఆధిపత్యానికి అడ్డుకట్టవేసి వర్ధమాన దేశాల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసినపుడే బ్రిక్స్ లక్ష్యం నెరవేరుతుంది.**



"బ్రిక్స్ దాని కొత్త రూపంలో, ప్రపంచ మానవాళిలో 40% మరియు ఆర్థిక వ్యవస్థలో 30% ప్రాతినిధ్యం వహిస్తుంది. బ్రిక్స్ 30 ట్రిలియన్ డాలర్ల కంటే పెద్ద ఆర్థిక వ్యవస్థ. గత రెండు దశాబ్దాల్లో బ్రిక్స్ ఎన్నో విజయాలు సాధించింది. రాబోయే కాలంలో, ఈ సంస్థ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు మరింత ప్రభావవంతమైన మాధ్యమంగా అవతరిస్తుంది అని నేను విశ్వసిస్తున్నాను.

**- భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ**



"చైనా మరియు భారత దేశం రెండూ ప్రాచీన నాగరికతలు, ప్రధాన అభివృద్ధి చెందుతున్న దేశాలు మరియు ప్రపంచ దక్షిణాదిలో ముఖ్యమైన సభ్యులు. మా సంబంధిత ఆధునికీకరణ ప్రయత్నాలలో మేమిద్దరం కీలక దశలో ఉన్నాము. ఇది మన రెండు దేశాలు మరియు ప్రజల ప్రాథమిక ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగపడుతుంది...'

**- 'చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్**

## బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలు

1. 2009 జూన్ 16 రష్యా యెకటేరిన్ బర్గ్
2. 2010 ఏప్రిల్ 15 బ్రెజిల్ బ్రెసిలియా
3. 2011 ఏప్రిల్ 14 చైనా సన్యా
4. 2012 మార్చి 12 ఇండియా న్యూఢిల్లీ
5. 2013 మార్చి 26-27దక్షిణాఫ్రికా దర్బన్
6. 2014 జూలై 14-16బ్రెజిల్ ఫోర్టలెజా
7. 2015 జూలై 8-9 రష్యా ఉఫా
8. 2016 అక్టోబర్ 15-16 ఇండియా గోవా
9. 2017 సెప్టెంబర్ 3-5 చైనా జియోమెన్
10. 2018 జూలై 25-27 దక్షిణాఫ్రికా జొహన్స్‌బర్గ్
11. 2019 నవంబర్ 13-14 బ్రెజిల్ బ్రెసిలియా
12. 2020 నవంబర్ 17 రష్యా సెయింట్ పీటర్‌బర్గ్
13. 2021 సెప్టెంబర్ 9 ఇండియా న్యూఢిల్లీ
14. 2022 జూన్ 22 చైనా బీజింగ్
15. 2023 ఆగస్టు22-24 దక్షిణాఫ్రికా జొహన్స్‌బర్గ్
16. 2024 అక్టోబర్ 22-24 రష్యా కజాన్

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం



విజేతగా నిలిచిన మహిళకు నగదు బహుమతిని అందిస్తున్న చరణ్ కుమార్

**గూడూరు, మేజర్ న్యూస్:**గూడూరు పట్టణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక శ్రీ రాముల వారి దేవాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలను ఎంజీబీ వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వాహకులు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను మాజీ కేడిసిసి డైరెక్టర్ నాగార్జున రెడ్డి, మాజీ కౌన్సిలర్ చరణ్ కుమార్, చెట్టుకింది సురేష్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా చరణ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా హాజరై వివిధ రకాల ముగ్గులను వేయడం జరిగిందన్నారు. పండుగ సాంప్రదాయాలను విలువలను కాపాడేందుకు ఈ ముగ్గుల పోటీలను నిర్వహించామని అన్నారు. ముగ్గుల పోటీలు గెలుపొందిన విజేతలకు దాతల చేతుల మీదుగా నగదు భామతులను అందించామన్నారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు చిరు బహుమతులను అందించామని ఆయన తెలిపారు.

# ముత్యాలపాడు, గొడిగనూరు, చిన్న భోదనం గ్రామాల్లో పారవేట ఉత్సవాలు



చిన్న భోదనం గ్రామంలో గ్రామోత్సవ నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు, గొడిగనూరు చిన్నబోధనం గ్రామాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకోని బుధవారం గ్రామంలో వెలసిన మూర్తి శ్రీమూర్తి లక్ష్మీనరసింహ్మాస్వామి, చెంచులక్ష్మీ, లక్ష్మీదేవి, శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, పట్టాభి సీతారామ లక్ష్మణ, స్వాములవారికి, గరుత్మంతుడి ఉత్సవ విగ్రహలతో పల్లకిలో ముత్యాలపాడు గొడిగనూరు చిన్న బోధనం గ్రామాలలో గ్రామోత్సహాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలపాడులొ ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సిహెచ్ రేడియో నరసింహ్ముడు ఆధ్వర్యంలో స్వామి వారి పల్లకిని సాంప్రదాయ మంగళ వాయిద్యాల నడుమ, వందలాదిగాపాల్గోన్న భక్తుజన సందోహం మధ్య గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో ఆలయ అర్చకులు జమ్ములదిన్నే రవికుమార్ వేద మంత్రోఛ్ఛారణతో భక్తులు స్వామి వారికి కాయ, కర్పూరం సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు. పుర ప్రముఖుల, భక్తులు పాల్గొన్నారు.

**ముత్యాలపాడు గోడిగనూరు, చిన్నబోదనం గ్రామాలలో గ్రామోత్సవం :** మండలంలోని గోడిగనూరు చిన్నబోధనం గ్రామాలలో వెలసిన శ్రీపట్టాభిసీతారామస్వామి, శ్రీలక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాలలో బుధవారం గ్రామోత్సవం. పారువేట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీపట్టాభి సీతారామస్వాముల వారి ఉత్సవ మూర్తులతో గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే పారువేట కార్యక్రమంలో భాగంగా గోర్రెను వదలగా గ్రామానికి చెందిన యువకులు గొర్రెను పట్టుకునేందుకు పరుగులు తీసి పట్టుకుంటారు .సీతారామ స్వాముల వారి ఉత్సవ మూర్తులతో గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే పారువేట కార్యక్రమంలో భాగంగా గోర్రెను వదలగా గ్రామానికి చెందిన యువకులు దానిని పట్టుకునేందుకు ఉత్సాహంగా పరుగులు



గొడుగునూరులో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

తీశారు. అలాగే చిన్నభోదనం గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీప్రసన్న వెంకటేశ్వరస్వామి గ్రామోత్సవం నిర్వహించగా ఆలయ అర్చకులు భీమేశ్వరశర్మ వేదమంత్రాలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామిని దర్శించుకున్నారు. గ్రామ పోలిమేరలో ఏర్పాటు చేసిన తెరపు నుండి గోర్రెను వదలగా గ్రామానికి చెందిన యువకులు పట్టుకోవటానికి ఉత్సాహంగా పరుగులు తీశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ యామా నర్సమ్మ. గ్రామ నాయకులు యామ వెంకట రమణారెడ్డి, శివలింగారెడ్డి, మస్తాన్ రెడ్డి యామా వెంకట నరసింమ్యారెడ్డి, ఓబుల్ రెడ్డి బాలకృష్ణారెడ్డి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా ప్రారంభమైన అహోబిలేశుని పారువేట ఉత్సవాలు

(మొదటిపేజి తరువాయి..)





శ్రీ జ్వాల నరసింహ స్వామికి శ్రీ ప్రహ్లాద వరద స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు అర్చక బృందం వేద మంత్రం మధ్య పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం కొలువు ప్రాంగణంలోఉంచివేలాది మంది భక్తుల గోవింద నామ స్మరణల మధ్య స్వామివారికి పూజ నిర్వహించి అన్నహారతి సమర్పించారు. స్వామివారి పాదాల ముందు అన్నాన్ని రాశిగా పోసి పూజ నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించిన అన్నంను ఆనవాయితీ ప్రకారం పంపిణీ చేశారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పార్వేట పల్లకిలో కొలువైన అహోబిలేసులకుపూజలునిర్వహించారు. అర్చకులుఆమెను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ రానా సింగ్, ఏఎస్పీ యుగంధర్ బాబు డిఎస్పి రవికుమార్ సిఐ మురళీధర్ రెడ్డి, ఎస్సై హరి ప్రసాదులు అహోబిలేసులను దర్శించుకున్నారు. పారువేట ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. అనంతరం నరసింహ నామస్మరణ మధ్య బయలుదేరినపారు వేట ఉత్సవ పల్లకి చెంచులు ఆలయ ఆవరణంలో విల్లంబులు సంధించారు. పారువేట ఉత్సవ పల్లకి ఏర్పాట్లను ఆలయ మేనేజర్ మురళీధరన్ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు పరిశీలించారు.

# సున్నిపెంటలో కాంగ్రెస్ పార్టీ నిరసన

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఏఎస్. ఇస్మాయిల్ ఆధ్వర్యంలో బుధవారం సున్నిపెంటలో నిరసన తెలిపారు. జై బాపూజీ,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు జంగింటి లక్ష్మీనరసింహ యాదవ్ ఆదేశాలతో నిరసన తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేడ్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రీశైల మండల అధ్యక్షులు వెంకటయ్య, ఉపాధ్యక్షులు ధనుంజయ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ దర్శనం చిన్నయ్య, సుబ్బరాయుడు,శివరామ్, రాములు. సైదులు, జెనుమాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి బుధవారంనాడు సందర్శించారు. విద్యాలయం ఆవరణంలో ముళ్ల కంపలతో అపరిశుభ్రంగా ఉండటంపై ఆయన మండిపడ్డారు. విద్యాలయ ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



పశువైద్యశాలను సందర్శించిన మంత్రి బి.సి

**ప్రాంతీయ పశువైద్యశాలను పరిశీలించిన మంత్రి బి.సి :** బనగానపల్లె పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సందర్శించారు. ఆసుపత్రిలో పశువులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఆసుపత్రి శిధిలావస్థలో ఉన్న భవనాలను పరిశీలించారు. కొత్త భవనాల నిర్మాణం కోసం అధికారులతో సమాలోచనలు చేశారు.

# ఉచిత ఇసుక కోసం నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు

**కార్యదర్శి అనుమతి పత్రం తప్పని సరి**



మాట్లాడుతున్న సీఐ గంగాధర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ఉచిత ఇసుకకోసం తవ్వకాలు, రవాణాలలో ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సీఐ గంగాధర్ తెలిపారు. ఆయన మట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉచిత ఇసుక కావాల్సినవారు ఆయా గ్రామ సచివాలయం దగ్గరకు వెళ్లి పంచాయతీ కార్యదర్శి తో ఇసుక అవసరంను తెలియజేసి లిఖితపూర్వకంగా అనుమతి తీసుకోవాలని అందులో రవాణా నెంబరు. డ్రైవర్ వివరాలు, ఎక్కడి నుంచి ఇసుకను తీసుకువెళ్లేది, ఎన్ని ట్రిప్పులు కావాలో తదితర వివరాలు వ్రాయించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. అలాగే గ్రామ పరిసరాలలోని వాగులు, వంకలలోని ఇసుకను సొంతఅవసరాలకు తీసుకువెళ్లాలంటే మనుషులతో మాత్రమే తొడించి తీసుకువెళ్లాలన్నారు. అలాగే సంబందిత సచివాలయం దగ్గర లేదా ఆన్లైన్ ద్వార రిజిస్ట్రేషన్ చేసిన తరువాతనే ఈ పని చేయాలన్నారు. ఆన్లైన్ లో చూపిన ఇసుక రీచ్ దగ్గర ఇసుకను తీసుకువెళ్లవచ్చును, అయితే అందుకు సంబందించి పత్రాలు దగ్గర ఉండాలన్నారు. తోలిన ఇసుక అవసరం అయిన వ్యకి ఇంటి దగ్గర మాత్రమే డంప్ చేయాలని కోరారు. బాడుగలకు ఇసుకను తరలించే ట్రాక్టర్ యజమానులు తప్పని సరిగా తమ ట్రాక్టర్కు జీపీఎస్ సౌకర్యం కల్పించుకోవాలన్నారు. ఉచిత ఇసుకను తరలించే వాహనకు బ్యానర్ తప్పని సరిగా ఉండాలన్నారు. అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్లను పంపవద్దని ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. ఉచితం మాటున ఇసుకను ఎక్కువ రేటుకు అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# కారు ఢీకొని బాలుడు మృతి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి పట్టణానికి చెందిన బోయ వెంకటేశ్వర్లు, బోయ కళ్యాణి దంపతుల చిన్నకుమారుడు బోయ గిరి(10) కారు ఢీ కొనడంతో మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే బాలుడు బోయ గిరి(10) పట్టణానికి సమీపంలో ఉన్న 44వ నెంబర్ జాతీయ రహదారి దాటుతుండగా కర్నూలు నుండి బెంగుళూర్ వైపు వెళ్తున్న టిఎన్58 ఎఎ 6730 నెంబర్ గల కారు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడు వెల్దుర్తి పట్టణంలోని అమరావతి ప్రైవేటు స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నాడని తల్లిదండ్రులు తెలిపారు. క్షతగాత్రుడిని వెల్దుర్తి సిహెచ్‌సి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కొరకు కుటుంబ సభ్యులు తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు శోకసంద్రంతో అంత్యక్రియలు నిర్వహించారు.



మృతి చెందిన బాలుడు బోయ గిరి(10) (ఇన్‌సెట్‌లో) బాలుడు బోయ గిరి(ఫైల్‌ఫోటో)

# మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత యశ్వంత్ లెవెన్ జట్టు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** కీశే. బొమ్మన శివశంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 11వ తేదిన మండల స్థాయి సూపర్-8 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి 15వ తేది బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో వెల్దుర్తి పట్టణానికి చెందిన యశ్వంత్ లెవెన్ జట్టు విన్నర్‌గా నిలిచి, రన్నర్‌గా ఐజి నగర్ కింగ్స్ లెవెన్ జట్లు నిలిచాయి. అయితే ఐజీ నగర్ జట్టు ముందుగా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా యశ్వంత్ లెవెన్ జట్టు నిర్ణీత ఓవర్లలో 100 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్‌కు దిగిన ఐజి నగర్ 50 పరుగులకు ఆలౌట్ కాగా విన్నర్‌గా నిలిచిన యశ్వంత్ జట్టు రూ. 10,116ల నగదును, రన్నర్‌గా నిలిచిన ఐజినగర్ జట్టు రూ. 5,116లు గెలుచుకుంది. మ్యాన్ ఆఫ్ ది సీరిస్ రాహుల్, బెస్ట్ బౌలర్‌గా రాకేష్‌లు నిలిచారు. మొదటి బహుమతిని వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టి.బలరాంగౌడ్, రెండవ బహుమతిని రామళ్ళకోట గ్రామ టిడిపి నాయకులు రామకృష్ణఆచారి, మూడవ బహుమతి హెడ్ కానిస్టేబుల్ రాముడుల చేతుల మీదుగా బహుమతులను విజేతలకు అందజేశారు.



విజేతలకు ట్రోఫీని అందిస్తున్న టిడిపి నాయకులు

# వాసవీ సేవాదళ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

■ హాజరైన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కోలాటం ఆడుతున్న టీజీ వెంకటేష్, సోమిశెట్టి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలో వాసవి సేవా దళ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి చాలా గొప్పదన్నారు. సంక్రాంతి పండుగ దైవభక్తితోపాటు కుటుంబ సభ్యులు, బంధువులు ఒకే చోట కలిసే పండుగ అన్నారు. ప్రతి నెల ఏదో ఒక పండుగ రావడం మన సంస్కృతికి చిహ్నామన్నారు. కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను మనం కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. సంక్రాంతి అంటేనే సంబరాలు, సరదాలు అన్నారు. అంతకుముందు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్, ఆర్యవైశ్య నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, వాసవి సేవా దళ్ అధ్యక్ష, కార్యదర్శులు పాలూరి కిషోర్, లగిశెట్టి కిషోర్, అవోపా నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా పారువేట ఉత్సవాలు



మహానంది క్షేత్రంలో పారువేట ఉత్సవం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పారువేట ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. మంగళవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లకు తిరుమంజన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం పారువేట ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా రైతు సంక్షేమం కోరుతూ మహానంది క్షేత్రంలోని గోషాలలో గో పూజా మహోత్సవాలను నిర్వహించారు. వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతు శర్మల వేదమంత్రాలతో ఆలయ ఈవో శ్రీనివా సరెడ్డిచే గో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం రోజున హరిదాసు సంకీర్తనలు, గంగిరెద్దుల పూజలు నిర్వహించారు. కనుమ పర్వదినం రోజున హనుమద్ వాహనంపై శ్రీ సీతారామ లక్ష్మణ స్వామివార్లను కొలువు దీర్చి విశేష పూజలను నిర్వహించారు. గ్రామోత్సవంగా తీసుకొని వచ్చి పర్యావరణ కేంద్రం ముందు పారువేట ఉత్సవాలను నిర్వహించారు. మహిళలకు, చిన్నారు లకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి ప్రోత్సాహకాలు అందజేశారు. స్వామివార్లకు పారువేట ఉత్సవ పూజలను నిర్వహించారు. అనంతరం గొర్రెను పట్టుకొనే పరుగు పందెంను నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొనగా కార్తీక్ అనే యువకుడు గెలుపొందాడు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతి

ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

**గ్రామ గ్రామాన పారువేట ఉత్సవాలు :** మహానంది మండలంలోని గాజులపల్లి, తిమ్మాపురం, బుక్కాపురం, బొల్లవరం, గోపవరం గ్రామాల్లో పారువేట ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

# బనగానపల్లెలో అండర్ గ్రౌండ్ వ్యవస్థను తీసుకొస్తాం : మంత్రి బి.సి

– ఆస్థానం నందు డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన




భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లె మేజర్, న్యూస్ః** బనగానపల్లె పట్టణంలో వచ్చే రెండున్నర ఏళ్లలో ఎక్కడా డ్రైనేజి కాల్వలు కనిపించకుండా భూగర్భడ్రైనేజి వ్యవస్థను తీసుకొస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. జుర్రేరువాగుకు ఇరువైపుల సమాంతరంగా భూగర్భ కాల్వల నిర్మాణ పనులను మంత్రి చేతులమీదుగా భూమి పూజ నిర్వహించడం జరిగింది. స్వచ్ఛా బనగానపల్లె లక్ష్యంగా పారిశుధ్య దోమల నివారణ కోసం 30.66కోట్లతో అండర్ డ్రైనేజి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ బనగానపల్లె ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన డ్రైనేజి వ్యవస్థను అందించేందుకు ప్రభుత్వానికి భారమైనప్పటికీ భూగర్భ డ్రైనేజి వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. బనగానపల్లె పట్టణంలో గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ తప్ప ఐదేళ్లలో కొత్తగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేకపోయారని మండిపడ్డారు. గత వైసీపీ పాలనలో పట్టణంలో మెజార్టీ వీధుల్లో డ్రైనేజి వ్యవస్థ బూడిపోవడంతో నీరు వెళ్లే దారి లేక రోడ్లపైనే మురికి నీరు పారుతుందన్నారు. పట్టణంలో 56.2కిలోమీటర్ల అంతర్గత భూగర్భ పనులు ప్రారంభించామన్నారు. అదే సమయంలో డ్రైనేజి నీరు జుర్రేరు వాగులో కలవకుండా మరో డ్రైనేజి వ్యవస్థను వాగుకు రెండు వైపుల 2.6కిలోమీటర్లు సమాంతర కాల్వలు నిర్మిస్తామన్నారు. అనంతరం ఆస్థానంలో జరుగుతున్న అండర్ డ్రైనేజి పనులను మంత్రి పరిశీలించారు.

# మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ మరణం తీవ్ర బాధాకరమని తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వారి మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. దౌలత్‌ఖాన్ కుటుంబ సభ్యు లకు అండగా ఉంటానని తెలిపారు. దేశం రక్షణ కొరకు శ్రమించిన మాజీ సైనికుల సంక్షేమం కొరకు చర్యలు చేపట్టి వారి గౌరవాన్ని కాపాడుతా మన్నారు. నంద్యాల పట్టణంలోని ఆరో వార్డు చెరువుకట్ట సమీపంలో మాజీ సైనికులు దౌలత్‌ఖాన్ కొన్నేళ్ళ క్రితం నిర్మించుకున్న తన గృహానికి సంబంధించి మున్సిపాలిటీ తరపు నుంచి పన్ను మినహాయింపు కొరకు మున్సిపల్ కార్యాలయం వెళ్లిన సమయంలో మధ్యాహ్నం అక్కడికక్కడే గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. అప్పటికే రాష్ట్ర మంత్రి ఫరూక్ పది రోజుల పవిత్ర ఉమ్రా యాత్రలో ఉండడం వల్ల ఆ కుటుంబాన్ని పరామర్శించలేకపోయారన్నారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు రంగనాయకులుతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఫిరోజ్ మాట్లాడుతూ దౌలత్‌ఖాన్ మరణం తీవ్ర బాధాకరమని ఆ కుటుంబానికి జరిగిన లోటు పూడ్చలేనిదని వారి మృతికి తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని అన్నారు. అదే విధంగా జరిగిన సంఘటన వివరాలు మంత్రి దృష్టికి తీసుకుని వెళతామని తెలిపారు. నంద్యాలలో పరిష్కారం కాని చిన్న సమస్య ఉన్న తనదృష్టికి తీసుకుని రావాలని నిత్యం అందుబాటులో ఉంటూ పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.



మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

# శ్రీశైలం ఘాట్లో పల్టీలు కొట్టిన కారు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ఘాట్ రోడ్లో బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాజమండ్రి,జంగారెడ్డిగూడెంకు చెందిన 5 మంది భక్తులు శ్రీశైలం వస్తుండగా,కారు అదుపుతప్పి 2 పల్టీలు కొట్టి పక్కనే ఉన్న చెట్లల్లోకి దూసుకెళ్లింది. ఇష్టకామేశ్వరి ఆలయ ప్రవేశం గేటు సమీపంలో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# శ్రీశైల మల్లన్న సేవలో హైకోర్టు జడ్జి



ఆలయ రాజగోపురం వద్ద స్వాగతం పలుకుతున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి బంధవారం దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద జడ్జి కుటుంబానికి ఆలయ ఈవో శ్రీనివాసరావు,అధికారులు,అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా ఆహ్వానం పలికారు. ఈసం దర్భంగా జడ్జి దంపతులు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం అందించగా ఈవో శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాలు చిత్రపటంతో సత్కరించారు.

# పారువేట ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ అది రాజ్ రానాసింగ్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పరిశీలించారు. తిరుమల వైకుంఠ టో కన్ల సందర్భంగా తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చే శారు. పార్వేట ప్రారంభ కార్యక్రమం జరిగే చోటికి భక్తులు వెళ్ల కుండ ఏమి జరిగేది తిలకించేందుకు పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు ఎదురుగా ఉన్న స్క్రీన్ ల ద్వారా జరిగే కార్యక్రమాన్ని తిలకించే ఏర్పాటు చేశారు. వీఐపీలకు మాత్రమే పారువేట ఉత్సవాలను దగ్గరగా వెళ్లి తిలకించే అవకాశం కల్పించారు.

# రైల్వే పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం



**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధిలోని గాజులపల్లె రైల్వే స్టేషన్ - చలమ రైల్వే స్టేషన్ మధ్యలో 30 నుంచి 40 సంవత్సరాల గుర్తు తెలియని మృతదేహం కనిపించినట్లు నంద్యాల రైల్వే ఎస్ఐ అబ్దుల్ జలీల్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. రైల్వే పట్టాలపై ఈ మృతదేహం కనిపించిందని, మగ మనిషి తెల్లటి టీషర్ట్, నల్ల షార్ట్ ధరించి ఉన్నాడని అన్నారు. ఛామన ఛాయ రంగులో సుమారు 5.6 అడుగుల ఎత్తు కలిగి ఉన్నారని అన్నారు. ఆచూకి కావాల్సిన వారు నంద్యాల రైల్వే పోలీస్ స్టేషన్‌లో సంప్రందించాలని అన్నారు.